موضوع الخطيب: خطبة مختصرة فى الحث على الإكثار من قراءة القرآن في رمضان

الخطيب: فضيلة الشيخ ماجد بن سليمان الرسي حفظه الله

لغة الترجمة : التلغو

المترجم: شيخ عبدالله بن قاسم جامعي

رابط القناة : https://t.me/makkahkhutbalu

# ఖుత్బా అంశము

# ప్రజలకు రమజాన్ మాసంలో ఖుర్ఆన్ పఠన గురించి ప్రోత్సహించడం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِىَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُ

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسۡلِمُونَ ١٠٢

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُم مِّن نَّفۡسٖ وَٰحِدَةٖ وَخَلَقَ مِنۡهَا زَوۡجَهَا وَبَثَّ مِنۡهُمَا رِجَالٗا كَثِيرٗا وَنِسَآءٗۚ وَٱتَّقُواْ ٱللَّهَ ٱلَّذِي تَسَآءَلُونَ بِهِۦ وَٱلۡأَرۡحَامَۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلَيۡكُمۡ رَقِيبٗا ١

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَقُولُواْ قَوۡلٗا سَدِيدٗا ٧٠ يُصۡلِحۡ لَكُمۡ أَعۡمَٰلَكُمۡ وَيَغۡفِرۡ لَكُمۡ ذُنُوبَكُمۡۗ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدۡ فَازَ فَوۡزًا عَظِيمًا ٧١

## మొదటి ఖుత్బా :-

**స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :**

- అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్ధతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో

క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

- ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవభీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. ఈ దైవ భీతి పరలోక ప్రయాణీకుల కొరకు ఉత్తమ సామాగ్రి అల్లాహ్ ఇలా అంటున్నాడు

  [فَإِنَّ خَيۡرَ ٱلزَّادِ ٱلتَّقۡوَىٰۖ](నిశ్చయంగా దైవభీతియే ఉత్తమ మైన సామాగ్రి)

  మరియు మనముందు తరాల వారి కొరకు మనతర్వాత తరాల వారి కొరకు కూడా ఈ దైవ భీతి గురించే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

  [وَلَقَدۡ وَصَّيۡنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ مِن قَبۡلِكُمۡ وَإِيَّاكُمۡ أَنِ ٱتَّقُواْ ٱللَّهَۚ] (వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.)

  మరియు ఎవరైతే దైవభీతి కలిగి ఉంటారో అల్లాహ్ వారి కొరకు స్వర్గాన్ని తయారు చేసి ఉంచాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు

  [وَلَنِعۡمَ دَارُ ٱلۡمُتَّقِينَ] (మరియు దైవ భీతి కల వారి గృహం పరమానందకరమైనది)

- ఓ అల్లాహ్ దాసులారా! రమజాన్ మాసం ఖుర్ఆన్ మాసం అల్లాహ్ ఈమాసంలో దివ్య ఖురాన్ ను (బైతె ఇజ్జా) నుండి భూ మండలానికి సమీపంలో ఉన్న ఆకాశంపై అవతరింపచేశాడు ఆతరువాత ప్రవక్త వారిపై అంచెలు వారీగా అవతరింపచేయడం జరిగినది అంతేకాదు ఇంతకు మునుపు గ్రంధాలను కూడా అల్లాహ్ తఆలా ఈరమజాన్ మాసంలోనే అవతరింపచేశాడు వాసిలహ్ బిన్ అస్ఖఅ (రజి) గారు ఉల్లేఖిస్తున్నారు దైవ ప్రవక్త సల్లల్లాహు

అలైహివసల్లం ఇలాతెలియచేశారు ఇబ్రాహీం అలైహిస్సలాం గారి సహీఫాలు రమజాన్ మొదటిరాత్రిలో,తౌరాత్ రమజాన్ మాసం ఆరవ తారీఖు, ఇంజీల్ రమాజాన్ మాసం పద్మాలుగున మరియు ఖుర్ఆన్ రమాజాన్ నెల 24రోజులు గడిచినతర్వాత 25వరోజున అవతరించింది(ముస్నద్అహ్మద్ 4/107)

- ఓ విశ్వాసులరా! ఖుర్ఆన్ పారాయణం రమజాన్ మాసంలో చేసే ఆరాధనలలో గొప్ప ఆరాధన రమజాన్ మాసంలో ఖుర్ఆన్ పారాయణం చేయడం మన పూర్వీకుల సాంప్రదాయం. మన (సలఫ్) పూర్వీకులు పదే పదే ఖుర్ఆన్ పఠన పూర్తిగావించే వారు కొందరు మూడురాత్రులలో పూర్తిచేస్తే మరికొందరు నాలుగు రాత్రులలో పూర్తి చేసేవారు మరికొందరు నాలుగు కంటే పెచ్చుదినాలలో పూర్తి గావించేవారు.
- ఓ అల్లాహ్ దాసులారా ! ఖుర్ఆన్ పఠన ఉత్తమమైన ఆరాధన అల్లాహ్ ప్రసన్నత పొందెందుకుగల గొప్పఅవకాశం కూడా మనం కోరినట్లు తహజ్జుద్ నమాజు లోనైనా లేక తరావీ నమాజు లోనైనా లేక మామూలు సమయాల్లో కూడా పారాయణం చేయవచ్చు అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:[ إِنَّ ٱلَّذِينَ يَتۡلُونَ كِتَٰبَ ٱللَّهِ وَأَقَامُواْ ٱلصَّلَوٰةَ وَأَنفَقُواْ مِمَّا رَزَقۡنَٰهُمۡ سِرًّا وَعَلَانِيَةً يَرۡجُونَ تِجَٰرَةً لَّن تَبُورَ] (నిశ్చయంగా అల్లాహ్ గ్రంధాన్ని (ఖుర్ఆన్ ను) పారాయణం చేసేవారు మరియు నమజ్ ను స్థాపించేవారు మరియి తమకు ప్రసాదించబడిన జీవనోపాది నుండి రహస్యంగా ఖర్చు (దానం) చేవసేవారు  వారు అందరూ నష్టం లేని వ్యాపారాన్ని ఆపేక్షించేవారే)
- అబ్దుల్లాహ్ బిన్ మసూద్(రజి) ఉల్లేఖనంప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలాతెలియచేశారు ఏవ్యక్తి అయితే అల్లాహ్ యొక్క దైవగ్రంధం ఖుర్ఆన్ నుండి ఒకఅక్షరం పటిస్తాడో దాని బదులు ఒకపుణ్యం లభిస్తుంది ఆపుణ్యం పదిరెట్లు చేయబడుతుంది

మరియు( అలీఫ్ లామ్ మీమ్ )ఒకఅక్షరం అనినేను అనను "అలీఫ్" ఒకఅక్షరం "లామ్" ఒకఅక్షరం మరియు "మీమ్ ఒకఅక్షరం (తిర్మీజీ -2910 )

- అబూమూసా అష్అరీ (రజి)ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలాతెలియచేశారు ఖుర్ఆన్ పఠనచేసే (మోమిన్) విశ్వాసి ఉపమానం కమలాపండు లాంటిది దానిసువాసన బాగుంటుంది మరియు రుచి కూడా బాగుంటుంది మరియు ఎవరైతే ఖుర్ఆన్ పఠనం చేయడో ఆ(మోమిన్) విశ్వాసి ఉపమానం ఖర్జూరం పండు లాంటిది అందులో సువాసన ఉండదు కానీ తియ్యని రుచి ఉంటుంది మరియు ఖుర్ఆన్ పఠించే మునాఫిఖ్ (కపటి) ఉపమానం తులసి పువ్వు వంటిది సువాసన ఉంటుంది కానీ దాని రుచి చేదుగాఉంటుంది మరియు ఖుర్ఆన్ పఠించని మునాఫిఖ్(కపటి) ఉపమానం (సిట్రుల్లస్) ఏటిపుచ్చ లాంటిది అది ఎటువంటి సువాసన ఉండదు మరియు రుచి కూడా చేదుగా ఉంటుంది.(బుఖారి-5427, ముస్లిం-797)
- అబూ హురైరా (రజి)కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలాతెలియచేశారు ఇద్దరు వ్యక్తులపై అసూయ చెందవచ్చు మొదటి వ్యక్తి ఖుర్ఆన్ జ్ఞానం తెలిసిన వాడు రాత్రి పగలు ఖుర్ఆన్ పఠన చేస్తూ ఉంటే అతన్ని చూసిన పొరుగు అయ్యో నాకు కూడా ఖుర్ఆన్ జ్ఞానం ఉండీ ఉంటే ఎంతబాగుండు నేను కూడా అతనిలా ఆచరణ చేసేవాడిని కదా రెండోవవ్యక్తి అల్లాహ్ ఎవరికైతే ధనాన్ని ప్రసాదించాడో అతను తన ధనాన్ని దైవ మార్గం లో ఖర్చు పెట్టడాన్ని చూసి మరో వ్యక్తి అంటాడు అయ్యో నాదగ్గర కూడా ధనం ఉంటే ఎంతబాగుండు నేనుకూడా ఇలానే ఖర్చు చేసేవాడిని. (బుఖారి-5026)
- ఆయీషా (రజి)కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలాతెలియచేశారు ఖుర్ఆన్ పారాయణం చేసేవ్యక్తి ఉపమానం అతను ఖుర్ఆన్ హాఫిజ్ అయ్యి ఉంటే గౌరవనీయులైన (లిఖించేవారైనటువంటి) దైవదూతలవంటిది మరియు ఎవరైతే

కష్టమైనప్పటికి మాటి మాటికి దాన్ని పఠిస్తూ ఉంటారో వారికి రెండు రెట్లు పుణ్య ఫలం లభిస్తుంది. (బుఖారి-4937 , ముస్లిం-798)

- అబూ హురైరా (రజి)కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలాఅన్నారు ఏమిటి మీలోని వ్యక్తి ఎవరైనా ప్రయాణంనుండి తిరిగి తన ఇంటికి వెళ్లినప్పుడు తన ఇంటి దగ్గర మూడు బలమైన సూడి ఒంటెలు కట్టి వేయబడి ఉండడాన్ని చూసి ఇష్టపడతారా! మేము ఇలా అన్నాము ఎందుకు కాదు తప్పకుండా ఇష్టపడతాము. అప్పుడు మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఇలాఅన్నారు ఎవరైతే నమాజులో మూడు ఆయతులు పటిస్తారో అది వారి కొరకు ఈ మూడు బలమైన ది
సూడి ఒంటెల కంటే కూడా ఎంతో ఉత్తమమైనది. (ముస్లిం-802)
- ఉఖ్బా బిన్ ఆమెర్ (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గారు ఇంటి నుండిబయటకు వచ్చారు మేము సఫా అరుగు మీద కూర్చుని ఉన్నాము ప్రవక్త గారు ఇలాసెలవిచ్చారు మీలో ఎవరైనా ప్రతిరోజు ఉదయం బుత్హాన్ లేక అమీఖ్ లోయలోకి వెళ్లి అక్కడ ఎటువంటి తప్పు చేయకుండా రెండు పెద్ద పెద్ద మోపురాలు గల ఒంటెలు తేవాలని కోరుకుంటున్నారా? మేము ఇలా అన్నాము ఓ ప్రవక్త మేమందరం కూడా కోరుకుంటున్నాం అప్పుడు ప్రవక్త ఇలాఅన్నారు మరిమీరు మస్జిద్ కి ఎందుకు రారు మీరు మస్జిద్ కి వెళ్లి అల్లాహ్ యొక్క గ్రంథం నుంచి రెండు వాక్యాలు పారాయణం చేస్తే అది ఆ రెండు ఒంటెల కంటే ఎంతో మేలైనది లేక మూడు ఆయతుల పారాయణ చేస్తే 3ఒంటెల కంటే మేలైనది ఒకవేళ నాలుగు వాక్యాల పారాయణం చేస్తే 4ఒంటెల కంటే మేలైనది అనగా ఆయతుల సంఖ్య ఎంత పెరిగితే అన్నీ ఒంటెల సంఖ్య కంటే కూడా ఎంతో మేలైనది. (ముస్లిం-804)
- అబూ ఉమామ బాహిలి(రజి) కథనం: నేను రసూలుల్లా సల్లల్లాహు అలైహివసల్లం గారు తెలియచేస్తుండగా విన్నాను. ఖురాన్ చదువుతూ ఉండండి ఎందుకంటే అది ప్రళయదినం

రోజున ఖురాన్ పారాయణుల(ఖుర్ఆన్ కంఠస్తం చేస్తూ దానిపై ఆచరించే వారు) కొరకు సిఫారసు చేస్తుంది. (ముస్లిం-804)

- ఈ హదీసులలో రమజాన్ మాసం లేక ఇతర మాసాలలో ఖుర్ఆన్ పారాయణం యొక్క ప్రాధాన్యత గురించి తెలుస్తుంది అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింపచేయుగాక ,ఆయన వివేకంతో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

## రెండవ ఖుత్బా

**స్తోత్రం మరియు దరూద్ తరువాత**

మీరు తెలుసుకోండి – అల్లాహ్ మీపై కరుణించుగాక ఒక విశ్వాసి ఉపవాసంతో పాటు ఖుర్ఆన్ పారాయణం కూడా చేస్తే రేపు ప్రళయదినం రోజున అతని స్థానాలు పెంపొందించబడడానికి మరియు పాపాలు క్షమించ బడడానికి సిఫారసు యొక్క అతిఎక్కువ హక్కుదారుడు అవుతాడు. అబ్దుల్లాహ్ బిన్ ఆమ్ర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియచేశారు.(**రోజా మరియు ఖురాన్ ప్రళయ దినం రోజున దాసుని కొరకు సిఫారసు చేస్తాయి రోజా ఇలా అంటుంది ఓ నా ప్రభువా నేను అతన్ని పగటి పూట ఆకలి దప్పికల నుండి తన మోహ కోరికల నుండి ఆపి ఉంచాను కనుక అతని కొరకు నా సిఫారసును స్వీకరించు, ఖురాన్ అంటుంది ఓ నా ప్రభువ నేను ఆయన్ని రాత్రివేళ నిద్ర నుండి ఆపిఉంచాను అతని కొరకు నా సిఫారసును స్వీకరించు.**)(ముస్నద్ అహ్మద్ 2/174)

ఓఅల్లాహ్ దాసులారా అల్లాహ్ కొరకు అతిఎక్కువగా సత్కార్యాలు చేయండి . సగం నెల పూర్తి అయిపోయింది విశ్వాసిపై అల్లాహ్ యొక్క అనుగ్రహం ఏమిటంటే రంజాన్ మాసంలో ఒకేసారి రెండు జీహాద్ పోరాటాలు ఒకటి పగటిపూట ఉపవాసం ఉండి జీహాద్ చేయడం రెండు రాత్రివేళ నమాజులో నిల్చొని జీహాద్ చేయడం మరియు మధ్యలో ఏర్పడే ఇబ్బందులపై సహనం వహిస్తే అల్లాహ్ అలాంటి వారి గొప్ప ప్రతి ఫలం గురించి అంటున్నాడు

[إِنَّمَا يُوَفَّى ٱلصَّٰبِرُونَ أَجْرَهُم بِغَيْرِ حِسَاب] (నిశ్చయంగా సహనం వహించే వారికి లెక్క లేననాట పుణ్య ఫలం ఉంది )

- ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కరునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణకై అజ్ఞాపించి ఉన్నాడని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు [ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا] (నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

- ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీధర్మం అయిన ఇస్లాంకు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వనాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీసహాయాన్ని అందించు.

ఓ అల్లాహ్ మాదేశాలలో భద్రతను ప్రసాదించు మానేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గముపై నడిచే వారీగా చేయి . నీ గ్రంథం పై మరియు ప్రవక్త అడుగుజాడల్లో నడిచే భాగ్యాన్ని మా అందరికీ ప్రసాదించు.

- ఓ అల్లాహ్ మాకు రమజాన్ లో సదాచరణ చేసే బాగ్యాన్ని ప్రదించు ఓ అల్లాహ్, నేను నీ శరణులోకి వస్తున్నాను, ఏఅనుగ్రహాలు నాపై ఉన్నాయో నీ ఆ అనుగ్రహాలు నా నుండి దూరం కాకుండా ఉండటానికి, నీవు నన్ను ఏసుఖంలో సౌఖ్యంలో ఉంచావో అది కూడా మారిపోకూడదు అని, నీవైపు నుండి నేను ఏ అకస్మాత్తు ప్రమాదంలో పడకుండా ఉండటానికి, మరియు నీ అన్నిరకాల కోపానికి, ఆగ్రహానికి గురికాకుండా ఉండటానికి , ఓ మాప్రభువా మాకు ఈ ఇహలోకంలో మంచిని ప్రసాదించు మరియు పరలోకం లోనూ  మంచిని ప్రసాదించు మా అందరినీ నరకం నుండి కాపాడు.

- سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ


రచన

మాజిద్ బిన్ సూలైమాన్ అర్రస్సీ

జుబైల్ పట్టణం, సౌదీ ఆరేబియ

అనువాదం

షైక్ అబ్దుల్లాహ్ జామయి

+919985414767

Abdshaik69@gmail.Com